క్లుప్తంగా

సన్మానం



వేములవాడ: వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి దంపతులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆలయ చైర్మన్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో సబ్‌కోర్టు జడ్జి అజయ్‌కుమార్ జాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు కట్కం జనార్దన్, న్యాయవాదులు మనోహర్, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేశ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



బోయినపల్లి: ఆస్ట్రేలియాలో బతుకమ్మ వేడుకలకు హాజరై సోమవారం ఇండియాకు వచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కాంగ్రెస్ మండల నాయకులు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏనుగుల కనుకయ్య, సంబ లక్ష్మీరాజం, వరాల నర్సింగం, రామిడి శ్రీనివాస్, నాగుల వంశీ, కోరెపు నరేశ్, మాంకాళి నగేశ్ తదితరులు ఉన్నారు.

లక్ష ఉద్యోగాల కల్పనే సర్కార్ లక్ష్యం

ముస్తాబాద్: లక్ష ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పోతుగల్‌లో గ్రూప్–2లో ఎక్సైజ్ ఎస్సై సాధించిన బత్తిని రఘును గ్రామస్తులు సోమవారం సత్కరించారు. రఘు మూడేళ్లలో ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, మాజీ సర్పంచ్ తిరుపతి, మాజీ ఎంపీటీసీ పారిపెల్లి శ్రీను, జంగ రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్‌కు అభినందన



వేములవాడ: యువత పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తిప్పాపూర్‌కు చెందిన విష్ణువర్ధన్ గ్రూప్–1 ఫలితాల్లో 189వ ర్యాంకు సాధించి కలెక్టరేట్‌లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విప్ అభినందించారు.

కూచిపూడిలో ప్రతిభ

వేములవాడ: వేములవాడకు చెందిన సాహితీ భరద్వాజ్ కూచిపూడి నృత్య ప్రదర్శనను హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రంలో ఈనెల 28న ప్రదర్శించి ప్రతిభ చాటింది. గతంలో వేములవాడలో జరిగే త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల్లో పలు ప్రదర్శనలు ఇచ్చానని సాహితీ పేర్కొన్నారు. తన గురువు ఇందిరా, వే ములవాడ వాసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

రథంపై స్వామివారి ఊరేగింపు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాలలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి సోమవారం రాత్రి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామివారిని ఊరేగించారు. మహిళలు మంగళహారులతో వచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ సర్పంచ్ గుల్లపల్లి నర్సింహారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 7 దరఖాస్తులు

సిరిసిల్లక్రైం: జిల్లాలోని 48 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం వేములవాడలోని మద్యం దుకాణాలకు 7 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

బతుకమ్మ ఘాట్ పరిశీలన

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని గిద్దె చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు బతుకమ్మ ఘాట్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. గిద్దె చెరువు ప్రాంతంలో బతుకమ్మ ఘాట్ చదును చేస్తుండగా, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు, కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డి, బాబు, లింగంగౌడ్ తదితరులు పరిశీలించారు. గ్రామ పంచా యతీ సిబ్బంది చెరువుప్రాంతాన్ని శుభ్రంచేశారు.



వేములవాడ అర్బన్: గొల్లపల్లెలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిరిసిల్లలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వీర్నపల్లిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

సంబురంగా సద్దుల బతుకమ్మ

సద్దుల బతుకమ్మ వేడుకలను జిల్లావ్యాప్తంగా సోమవారం సంబురంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి సామూహికంగా ఆడిపాడారు. అనంతరం పోయిరా బతుకమ్మ అంటూ చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కేంద్రంలో రెడ్డిసంఘం ఆధ్వర్యంలో వేంకటేశ్వర ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మడుపు విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



ముస్తాబాద్: పోతుగల్‌లో బతుకమ్మ సంబరాల్లో మహిళలు



కోనరావుపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఎల్లారెడ్డిపేటలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



వేములవాడరూరల్: లింగంపల్లిలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు



గంభీరావుపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోనరావుపేట: నాగారంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



చందుర్తి : బతుకమ్మతో యువతి



ఎల్లారెడ్డిపేట : నారాయణపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చందుర్తి : బండపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బోయినపల్లి: కృష్ణనగర్‌లో..



ఇల్లంతకుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తంగళ్లపల్లి : గండిలచ్చపేటలో ..



ఎల్లారెడ్డిపేటలోని గిద్దె చెరువులో బతుకమ్మలు నిమజ్జనం చేస్తున్న మహిళలు

సర్పంచ్ రిజర్వేషన్లు ఇలా..

ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/ఇల్లంతకుంట/వేములవాడఅర్బన్/బోయినపల్లి/వేములవాడరూరల్/వీర్నపల్లి: జిల్లాలోని మండలాల్లో గ్రామాలకు సంబంధించి సర్పంచ్ రిజర్వేషన్లను సోమవారం అధికారులు ప్రకటించారు. ఎల్లారెడ్డిపేట మండలంలో అగ్రహారం బీసీ జనరల్, అక్కపల్లి బీసీ మహిళ, అల్మాస్‌పూర్ జనరల్, బాకూర్‌పల్లి తండా ఎస్టీ జనరల్, బండలింగంపల్లి బీసీ జనరల్, రాచర్లబొప్పాపూర్ బీసీ మహిళ, బుగ్గరాజేశ్వర తండా ఎస్టీ జనరల్, దేవునిగుట్ట తండా ఎస్టీ మహిళ, దుమాల ఎస్సీ జనరల్, రాచర్లగొల్లపల్లి బీసీ జనరల్, గుండారం ఎస్టీ జనరల్, గుంటపల్లిచెరువు తండా జనరల్, హరిదాస్‌నగర్ బీసీ జనరల్, జై సేవాలాల్ తండా జనరల్, కిష్టునాయక్ తండా జనరల్, నారాయణపూర్ ఎస్సీ జనరల్, పదిర బీసీ మహిళ, పోతిరెడ్డిపల్లి జనరల్ మహిళ, రాగట్లపల్లి జనరల్ మహిళ, రాచర్ల బాకూర్‌పల్లి బీసీ జనరల్, రాజన్నపేట బీసీ మహిళ, సింగారం ఎస్సీ జనరల్, రాచర్లతిమ్మాపూర్ ఎస్సీ మహిళ, వెంకటాపూర్ బీసీ మహిళ, ఎల్లారెడ్డిపేట ఎస్సీ మహిళకు కేటాయించారు.

గంభీరావుపేట మండలంలో..

గంభీరావుపేట బీసీ మహిళ, దమ్మన్నపేట జనరల్, దేశాయిపేట జనరల్, గజసింగవరం జనరల్ మహిళ, గోరింటాల బీసీ జనరల్, హీరాలాల్‌తండా ఎస్టీ జనరల్, జగదాంబతండా ఎస్టీ మహిళ, కోళ్లమద్ది ఎస్సీ మహిళ, కొత్తపల్లి బీసీ జనరల్, లక్ష్మీపూర్ ఎస్టీ జనరల్, లింగన్నపేట బీసీ జనరల్, మల్లారెడ్డిపేట ఎస్సీ జనరల్, మల్లుపల్లి బీసీ జనరల్, ముచ్చర్ల ఎస్సీ జనరల్, ముస్తఫానగర్ ఎస్సీ మహిళ, నాగంపేట బీసీ జనరల్, నర్మాల బీసీ మహిళ, పొన్నాలపల్లె జనరల్, రాజేశ్వర్‌రావునగర్ జనరల్, రాజుపేట జనరల్ మహిళ, సముద్రలింగాపూర్ బీసీమహిళ, శ్రీగాధ జనరల్ మహిళ.

ఇల్లంతకుంటలో..

అనంతారం, కందికట్కూర్, కిష్టరావుపల్లె, రహీమ్‌ఖాన్‌పేట, రంగంపేట, తాళ్లపల్లి జనరల్ మహిళ, చిక్కుడువానిపల్లె, కేశన్నపల్లె, నర్సక్కపేట, ఓబులాపురం, రామాజీపేట, సిరికొండ జనరల్, గాలిపెల్లి, గొల్లపల్లి, పెద్దలింగాపురం, పొత్తూరు, వంతడుపుల ఎస్సీ మహిళ, ఇల్లంతకుంట, జవారిపేట, పత్తికుంటపల్లి ఎస్సీ జనరల్, సోమారంపేట, తాళ్లపల్లి, తిప్పాపురం, వెంకట్రావుపల్లి, అనంతగిరి, ఆరెపల్లి, బోటుమీదిపల్లె, గూడెపుపల్లి బీసీ మహిళ, రేపాక, తెనుగువానిపల్లి, వల్లంపట్ల, వెల్జిపురం, దాచారం, జంగారెడ్డిపల్లె, ముస్కానిపేట బీసీ జనరల్.

వేములవాడఅర్బన్ పరిధిలో..

అనుపురం ఎస్సీ మహిళ, ఆరెపల్లి జనరల్, చంద్రగిరి బీసీ మహిళ, చీర్లవంచ బీసీ మహిళ, చింతాల్‌ఠాణ ఎస్సీ జనరల్, గుర్రవాణిపల్లి బీసీ జనరల్, కొడుముంజ జనరల్ మహిళ, మారుపాక ఎస్సీ జనరల్, రుద్రవరం జనరల్, సంకెపల్లి బీసీ జనరల్, శాభాష్‌పల్లి బీసీ జనరల్.



ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ

బోయినపల్లి..

అనంతపల్లి ఎస్సీ మహిళ, బోయినపల్లి జనరల్, బూర్గుపల్లి జనరల్ మహిళ, దేశాయిపల్లి బీసీ మహిళ, దుంద్రపల్లి ఎస్సీ జనరల్, గుండన్నపల్లి జనరల్ మహిళ, జగ్గారావుపల్లి ఎస్సీ మహిళ, కొదురుపాక ఎస్సీ జనరల్, కోరెం ఎస్సీ, జనరల్, కొత్తపేట ఎస్సీ మహిళ, మల్కాపూర్ బీసీ మహిళ, మల్లాపూర్ బీసీ జనరల్, మాన్వాడ బీసీ మహిళ, మర్లపేట బీసీ జనరల్, నర్సింగాపూర్ బీసీ మహిళ, నీలోజిపల్లి జనరల్, రామన్నపేట జనరల్, రత్నంపేట జనరల్, స్తంభంపల్లి బీసీ జనరల్, తడగొండ బీసీ మహిళ, వరదవెల్లి బీసీ జనరల్, వెంకట్రావుపల్లి జనరల్, విలాసాగర్ బీసీ జనరల్.

వేములవాడరూరల్ పరిధిలో..

అచ్చన్నపల్లి ఎస్సీ జనరల్, బాలరాజుపల్లి ఎస్సీ మహిళ, బొల్లారం జనరల్ మహిళ, చెక్కపల్లి బీసీ జనరల్, ఎదురుగట్ల బీసీ మహిళ, ఫాజుల్‌నగర్ జనరల్ మహిళ, హన్మాజిపేట బీసీ జనరల్, జయవరం జనరల్, లింగంపల్లి బీసీ మహిళ, మల్లారం జనరల్ మహిళ, మర్రిపల్లి బీసీ మహిళ, నాగాయపల్లి బీసీ మహిళ, నమిలిగుండుపల్లి బీసీ జనరల్, నూకలమర్రి ఎస్సీ జనరల్, తుర్కాషినగర్ జనరల్, వట్టెంల జనరల్, వెంకటాంపల్లి ఎస్సీ మహిళ.

వీర్నపల్లి మండలంలో..

అడవిపదిర ఎస్సీ మహిళ, బాబాయిచెరువుతండా ఎస్టీ జనరల్, బంజేరు ఎస్టీ జనరల్, భావుసింగ్‌నాయక్‌తండా ఎస్టీ జనరల్, భూక్యతండా ఎస్టీ జనరల్, ఎర్రగడ్డతండా ఎస్టీ మహిళ, గర్జనపల్లి బీసీ జనరల్, జవహర్‌లాల్‌నాయక్‌తండా ఎస్టీ మహిళ, కంచర్ల ఎస్సీ జనరల్, లాల్‌సింగ్‌తండా ఎస్టీ జనరల్, మద్దిమల్ల జనరల్, మద్దిమల్లతండా బీసీ మహిళ, రంగంపేట బీసీ జనరల్, సీతారాంనాయక్‌తండా ఎస్టీ మహిళ, శాంతినగర్ ఎస్టీ మహిళ, వన్‌పల్లి ఎస్సీ మహిళ, వీర్నపల్లి బీసీ మహిళ.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముస్తాబాద్: వెంకట్రావుపల్లె శివారులో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. నక్కవాగు నుంచి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. పెద్దిలింగారెడ్డిపల్లెకు చెందిన బొంతల రమేశ్(29)ను అరెస్టు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లతిమ్మాపూర్‌కు చెందిన ఆలకుంట శివ అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా, పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపారు. ఇసుకను తరలిస్తున్నాడన్న సమాచారం మేరకు ట్రాక్టర్‌ను సీజ్ చేసి శివను అరెస్ట్ చేశామన్నారు. కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



మాట్లాడుతున్న నాఫ్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

గంభీరావుపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సీట్లను బీఆర్ఎస్ ఎక్కువగా కైవసం చేసుకుంటుందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అభ్యర్థుల విజయం కోసం శక్తి వంచన లేకుండా పనిచేయాలన్నారు. సమావేశంలో నాయకులు వెంకటస్వామిగౌడ్, నారాయణరావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, లింగం యాదవ్, దయాకర్‌రావు, రాజారాం, ఎగదండి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, ఎన్నికల్లో బలపర్చిన అభ్యర్థులు సత్తా చాటుతారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, జిల్లా ఉపాధ్యక్షుడు అందే సుభాష్, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో వారు మట్లాడారు. మండల ఉపాధ్యక్షుడు ఆకుల మురళీగౌడ్, నాయకులు నర్సింహరెడ్డి, నర్సింలు, మీసం రాజం, బందారపు బాల్‌రెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, నర్సాగౌడ్, హసన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నర్సింహరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

- అధికారులు, పాలకులను తప్పుబడుతూ ఫ్లెక్సీ ఏర్పాటు

చందుర్తి: రైతుల సమస్యలను పట్టించుకోవడంలో పాలకులు విఫలమయ్యారంటూ మండలకేంద్రంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మండల రైతు సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఫ్లెక్సీలు వెలిశాయి. మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలుపుతూనే అధికారులు, పాలకులు రైతుల గురించి ఆలోచన చేయాలని పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రెవెన్యూ అధికారులు స్థలాన్ని ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. చందుర్తి శివారులో 176 సర్వే నెంబర్‌లో 400 ఎకరాల భూమి ఉందని , బోడ, కాకుల గుట్టలు అక్రమార్కులు ఆక్రమించుకున్నా పట్టించుకోవడంలేదన్నారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు స్థలంలేక రోడ్డుపై ఆరబెట్టడంతో ఇప్పటికే ము గ్గురు రైతులు మృతి చెందారన్నారు. చందుర్తికి ప్రత్యేక మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతులు ధాన్యం ఆరబోసుకునేందుకు స్థలం కేటాయించాలని కోరారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రులు

సిరిసిల్లఅర్బన్/తంగళ్లపల్లి/బోయినపల్లి/కోనరావుపేట/ముస్తాబాద్/ఇల్లంతకుంట : పట్టణ పరిధిలోని పెద్దూరులో నేస్తం యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు, భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని జగదాంబ సేవా సమితి దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమాత పూజలో భక్తులు పాల్గొన్నారు. బోయినపల్లి మండలం విలాసాగర్ త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయంలో సరస్వతి దేవీగా అమ్మవారు దర్శనమిచ్చారు. పండితులు శ్యాం చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. కోనరావుపేట మండలం నిజామాబాద్‌లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలం సోమారంపేటలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు సరస్వతిదేవీ రూపంలో దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని ఎడ్ల అంగడి బజారులో మండపం వద్ద చిన్నారులతో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ప్రత్యేక పూజలు చేశారు. ముస్తాబాద్: ముస్తాబాద్, పోతుగల్, గూడెం గ్రామాల్లో సరస్వతీ పూజలు నిర్వహించారు.



కోనరావుపేట: నిజామాబాద్‌లో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ముస్తాబాద్‌లో సరస్వతీ పూజ



సిరిసిల్ల అర్బన్ : పెద్దూరులో ..



ఎల్లారెడ్డిపేటలో చిన్నారులతో కలిసి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య



ఇల్లంతకుంట : సోమారంపేటలో



బోయినపల్లి: విలాసాగర్‌లో భక్తుల పూజలు

కంటి వైద్యశిబిరం

వీర్నపల్లి: మండలకేంద్రంలో సోమవారం కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పలువురికి 67మందికి కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యురాలు రత్నమాల, స్నేహ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.